క్లుప్తంగా

జోరుగా పంటబోదె తవ్వకం పనులు

మొగల్తూరు: తీర ప్రాంత గ్రామాలైన పేరుపాలెం నార్త్, సౌత్ గ్రామాల్లోని పంట బోదెల్లో మట్టి మేటలు వేయడంతో నీటి ప్రవాహం నిలిచిపోయింది. దీంతో స్థానిక రైతుల సూచనల మేరకు నార్త్, సౌత్ గ్రామాల్లో పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. ఈ పనులను ఏపీఓ వై.శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. సరుగుడు, మామిడి తోటల మధ్యలోంచి పంట బోదెలు వెళ్లడం వల్ల మట్టితో కప్పడిపోయాయని వాటిని తొలగించి శివారు ప్రాంతాలకు సాగు నీరందిలే కృషి చేస్తున్నామని వివరించారు.

కల్చరల్ పోటీల్లో డీఎన్నార్ విద్యార్థిని ప్రతిభ



కల్చరల్ పోటీల్లో ప్రథమ బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

పాలకొల్లు సెంట్రల్: దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎం.హర్షిత పెయింటింగ్‌లో ప్రథమ స్థానం సాధించింది. బుధవారం నరసాపురం వైఎన్ కళాశాలలో భారత ప్రభుత్వం యువజన, మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం పశ్చిమగోదావరి జిల్లా, వైఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కల్చరల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.హర్షిత పెయింటింగ్‌లో ప్రథమస్థానం, బృందనృత్యంలో శ్రేయ, శైలజ, వరలక్ష్మి, శృతి, లక్ష్మి, శ్రీలక్ష్మి బృందం మూడవ స్థానంలో నిలిచారు. జిల్లా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అభినందించారు.

అక్టోబర్ చివరి వారంలో శెట్టిబలిజ మహానాడు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

పాలకొల్లు సెంట్రల్: అన్ని రాజకీయ పార్టీలు శెట్టిబలిజ కులాన్ని ఓటు బ్యాంకు రాజకీయాలుగా ఉపయోగించుకుంటూ నిర్లక్ష్యం చేస్తున్నాయని శెట్టిబలిజ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని సగంచెరువు గ్రామంలో శ్రీనివాస్ నివాసం వద్ద సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు కుల నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కులాన్ని తాకట్టు పెట్టి ఇతర కుల నాయకులతో తమ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం అక్టోబర్ చివరి వారంలో శెట్టిబలిజ మహానాడు ఏర్పాటు చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. కార్యక్రమలో డాక్టర్ దొమ్మేటి సుధాకర్, జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్, జోగి పండు, గూడూరి హనుమంతురావు పాల్గొన్నారు.

'వయస్సుకు తగినట్లుగా మాట్లాడాలి'



గుణ్ణం నాగబాబు

పాలకొల్లు సెంట్రల్: మీ వయస్సుకు తగ్గట్టు మీరు హుందాగా మాట్లాడితే బాగుంటుందని మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్యను ఉద్దేశించి చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు అన్నారు. బుధవారం నాగబాబు తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సుమారు 40 ఏళ్ల రాజకీయ అనుభవం హరిరామ జోగయ్య ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలా మాట్లాడడం ఎంతవరకూ సబబని ప్రశ్నించారు. జోగయ్యను విమర్శించాలన్నా అతని వయస్సు గుర్తుకువస్తుందన్నారు. అటువంటి జోగయ్య ఆయన వయస్సును మరిచి మాట్లాడడం దారుణమని మండిపడ్డారు. ఇకనైనా ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు.

మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి

పెనుమంట్ర: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణను బుధవారం మధ్యాహ్నం జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా భోజనం వసతుల గురించి పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న మెనూలో మార్పులు చేసిన తరువాత భోజనం చాలా రుచికరంగా ఉంటుందని పాఠశాలలో కూడా అన్ని సౌకర్యాలతో పాటు విద్యాబోధన కూడా బాగానే ఉంటుందని విద్యార్థులు సుభాషిణికి వివరించారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు సెంట్రల్: ఒక కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నా, సమాజంలో గౌరవ మర్యాదలు పెరిగి అభివృద్ధి చెందాలన్నా అది ఒక్క విద్య వల్లే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇంచార్జ్ కవురు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లంకలకోడేరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కవురు శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వల్లే విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయన్నారు. గతంలో తల్లిదండ్రులు స్కూల్‌కు పంపాలంటే పిల్లల పుస్తకాలు, బ్యాగ్‌లు, దుస్తులు ఇలా ఎంతో ఖర్చుతో కూడుకున్నదనే భయంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపకుండా పనుల్లోకి పంపించేవారని అన్నారు. నేడు జగనన్న ఇచ్చిన భరోసాతో ఫీజులు లేకుండా కార్పొరేట్ స్థాయి విద్య, పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రోజుకో రకంతో జగనన్న గోరుముద్ద పథకం, రాగి జావ, చిక్కీలు అలాగే పుస్తకాలు, బ్యాగ్‌లు, షూలు, సాక్సులు, దుస్తులు ఇలా అన్ని రకాల సదుపాయాలు కల్పించారన్నారు. అన్నిటికన్నా ముఖ్యంగా అమ్మఒడి పథకం విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటి నాలుగు పర్యాయాలు అమ్మఒడి అందుకున్నారన్నారు. అంటే ఒక్కో విద్యార్థి ఇప్పటి వరకూ రూ. 60 వేలు లబ్ధిపొందారన్నారు. నాడు నేడు ద్వారా ప్రతీ ప్రభుత్వ పాఠశాలను ఓ కార్పొరేట్ విద్యా సంస్థలను మించి తీర్చిదిద్దామన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధాన గేట్లు మెయిన్‌రోడ్డుకు ఉండడంతో విద్యార్థులు ఆదమరిచి రోడ్డుపైకి వస్తే ప్రమాదాలు జరుగుతున్నాయని మెయిన్ గేటు కాకుండా పాఠశాలకు అటువైపు ఉన్న గేట్లు ద్వారా ప్రవేశం కల్పించేలా కృషి చేయాలని కవురు శ్రీనివాసును కోరారు. పాలకొల్లు మండలంలో 64 పాఠశాలల్లో 5598 మంది విద్యార్థులకు గాను 5240 మంది అర్హులయ్యారు. అలాగే అర్బన్ ప్రాంతంలో 36 పాఠశాలల్లో 4897 విద్యార్థులకు గాను 4359 మంది అర్హులయ్యారు. మొత్తం రూరల్ ప్రాంతంలో రూ. 7.86 కోట్లు, అర్బన్ ప్రాంతంలో రూ. 6.53 కోట్లు విద్యార్థుల ఖాతాల్లో జమ అయినట్లు విద్యా శాఖ అధికారులు తెలిపారు.



లంకలకోడేరులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులు, ఎంపీటీసీ సభ్యుడు చిట్టూరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, కర్లి జోగయ్య, సర్పంచ్‌లు గుమ్మాపు పెద్దిరాజు, చొప్పల రజని, రాపాక కరుణాకర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మైలాబత్తుల మైఖేల్‌రాజు, వైఎస్సార్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు కుంచల పల్లి విన్స్టన్‌బాబు, ఎంఈఓ-2 గంగాధరశర్మ పాల్గొన్నారు.

జగన్ పాలనతో విద్యావ్యవస్థలో పెనుమార్పులు

పెనుగొండ: పేదలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విద్యలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పెను మార్పులు వచ్చాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం కొడమంచిలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అమ్మ ఒడి లబ్ధిదారుల సమావేశంలో పాల్గొన్నారు. నాడు- నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చి వేసారన్నారు. దీంతో పాటు పేద విద్యార్థుల చదువును కొనసాగించేందుకు అమ్మ ఒడి పథకం ప్రవేశ పెట్టడంతో పాటు, పాఠశాలలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ ఛైర్మన్ చిల్లే లావణ్య, మాజీ ఛైర్మన్ సుంకర ఇందిర సీతారామ్, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఉప సర్పంచ్ ములగాడ వర ప్రసాద్, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, దేవస్థానం ఛైర్మన్ బాలనాగు నరేష్, పెదమల్లం సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మి, ఎంపీటీసీ యల్లమెల్లి బేబీ రాజేష్, ఏడిద రామలక్ష్మి పాల్గొన్నారు.



కొడమంచిలిలో నమూనా చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

సిద్ధాంతంలో

సిద్ధాంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మోడల్ స్కూలు గా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం సిద్ధాంతం జెడ్పీ పాఠశాలలో అమ్మ ఒడి లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల ఆటస్థలం అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని అండగా నిలవాలని కోరారు.

కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వెలగల వెంకట రమణ, ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ పోడూరి గోవర్ధన, విద్య వసతుల అభివృద్ధి కార్పోరేషన్ డైరక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, సర్పంచ్‌లు చింతపల్లి గనిరాజు, యర్రంశెట్టి బుజ్జి, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, జుత్తిగ దామోదరం, బలువు కృష్ణమూర్తి, దంపనబోయిన బాబూరావు, గుత్తుల దుర్గా ప్రసాద్, హెచ్ ఎం కేవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అమ్మఒడి వరం



పెనుమంట్రలో నమూనా చెక్కును అందిస్తున్న నాయకులు

పెనుమంట్ర: అమ్మ ఒడి భావిభాతర పౌరులకు ఒక వరం లాంటిదని విద్యార్థుల ఉన్నతికి అది ఎంతగానో దోహదపడుతుందని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి(వాసు) అన్నారు. బుధవారం పెనుమంట్ర జెడ్పీ హైస్కూల్‌లో గ్రామసర్పంచ్ తాటిపర్తి ప్రియాంక అధ్యక్షతన అమ్మఒడి పంపిణీ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ వాసు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యావ్యవస్థలో నూతన ఒరవడిని తీసుకువచ్చి పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి మాట్లాడుతూ జగనన్న విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఎంఈఓ యు.నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని 19 సచివాలయాల పరిధిలో 4,883 మంది విద్యార్థులకు నాలుగో విడతగా రూ. 60,80,9,000లు విడుదలైనట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మొదటి విడతలో 4,833 మందికి రూ.6,20,25000లు, 2వ విడతలో 5859 మందికి రూ. 8,40,17000లు, మూడో విడతగా 4810 మందికి రూ 5,73,43000లు ఆయా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 4వ విడత నమూనా చెక్కును అందించారు. కార్యక్రమంలో ఓడూరు సర్పంచ్ బుర్రా రవికుమార్, ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, కర్రి అనురాధ, పలివెల ఆశాలత, మాండ్రు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష సభల షెడ్యూల్ ఇలా

మొగల్తూరు: మండలంలోని పేరుపాలెం నార్త్, మొగల్తూరు 3 సచివాలయాల పరిధిలో గురువారం జగనన్న సురక్ష సభలు నిర్వహించనున్నారు. పేరుపాలెం నార్త్ సచివాలయ పరిధిలో తహసిల్దార్ జి అనితా కుమారి, మొగల్తూరు 3 సచివాలయ పరిధిలో ఎంపీడీవో వి బాబ్జిరాజు పర్యవేక్షణలో గ్రామ సభలు నిర్వహిస్తారు. జగనన్న సురక్ష సర్వేలో ప్రజలు సూచించిన సమస్యలు పరిష్కరించి గ్రామ సభల్లో అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని ఎంపీడీవో బాబ్జి రాజు తెలిపారు.

పోడూరులో..

పోడూరు: 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 9.30 గంటలకు తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు పర్యవేక్షణలో గుమ్మలూరు-2 సచివాలయం వద్ద, ఎంపీడీఓ డి.సుహాసిని పర్యవేక్షణలో జిన్నూరు-1 సచివాలయం వద్ద గ్రామసభలు నిర్వహించనున్నారు. గుమ్మలూరులో నిర్వహించే గ్రామసభలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, జిన్నూరులో ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. గ్రామ సభల్లో అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు ఎంపీడీఓ సుహాసిని తెలిపారు.

ప్రజలందరికీ సమన్యాయమే లక్ష్యం

యలమంచిలి: రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ పేద, ధనిక భేదం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ సమంగా అందేలా చేయడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. కలగంపూడి గ్రామంలో బుధవారం జరగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలకులు ఎన్నికల తరువాత అధికారం చేజిక్కించుకుని ప్రజల వైపు కన్నెత్తి చూసేవారు కాదన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చిన చోటమీట నాయకుల చుట్టూ తిరిగి వారికి లంచం సమర్పించుకుంటే కానీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలు చేతికి అందేవి కావన్నారు. కానీ జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత వలంటీర్, సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి ప్రజల అవసరాలను గుర్తించి వారింటికే ప్రభుత్వ పథకాలను చేరువ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రైతులకు కౌలు కార్డులు, లబ్ధిదారులకు ఆదాయ, కుల, జనన, మరణ తదితర 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, సర్పంచ్ పాత్తూరి విష్ణుప్రియ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, నాయకులు పాత్తూరి రంగరాజు, గుంటూరి పెద్దిరాజు, ముదునూరి నరసింహరాజు, ఉచ్చుల స్టాలిన్, కల్యాణం గంగాధరరావు, నిమ్మకాయల రామకృష్ణ, పోలుకొండ ఏలియా భక్తసింగ్, వీరా ఉమాశంకర్ మండల ప్రత్యేక అధికారి బి వీరాస్వామి, ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి తదితరులు పాల్గొన్నారు.



కలగంపూడిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

ఫిల్టర్ బెడ్స్ మరమ్మతుల పరిశీలన

అడవిపాలెం పంచాయతీ గగ్గిపర్రులో పంచాయతీ నిధులు రూ.5 లక్షలతో చేస్తున్న వాటర్ ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులను బుధవారం ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి పనులకు సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు తోట రామకృష్ణ, బుంగా జయరాజు, సిర్రా నాగరాజు, గంజి నరసింహారావు, కశింకోట శివ, జక్కంశెట్టి వంశీ, బోనం శ్రీరంగం, బోనం పరమేశ్వరరావు, దొంగ సుబ్బారావు, ఖండవల్లి బాబూరావు తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

పెనుగొండ: పెనుగొండ నౌడు పుంత రహదారి నిర్మాణం సత్వరం చేపట్టాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. బుధవారం పెనుగొండ నౌడు పుంత జగనన్న కాలనీ రహదారిని పరిశీలించారు. 280 మందికి ఇళ్ల పట్టాలు అందించామని, రహదారి ఇబ్బందులుతో నిర్మాణం నిలిచిపోయిందని, సత్వరం మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్ కుమార్, దాసు, కుడిపూడి సుబ్రహ్మణ్యం, పోడూరు అప్పాజీ, నౌడు దుర్గారావులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

పెనుగొండ, సిద్ధాంతంల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం సిద్ధాంతం ఇసుక ర్యాంపును పరిశీలించారు. సిద్ధాంతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం పూడిక చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా పెనుగొండలో నౌడు పుంత రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వర్షాలు సమీపిస్తున్నందున వీటికి ఇబ్బందుల ఏర్పడే అవకాశం ఉందన్నారు. లారీల యజమానులు సహకరించి వీటి పూడికకు తోడ్పాటు నివ్వాలన్నారు. వేగంగా పూర్తి చేయడానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, నడిపూడి సొసైటీ అధ్యక్షుడు కేశవరపు గణపతి, నడిపూడి ఉప సర్పంచ్ పూరెళ్ల శ్రీను, చింతపల్లి ప్రసాద్, కంకిపాటి డేవిడ్‌లు పాల్గొన్నారు.



రహదారి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

శ్రీరంగనాథరాజును కలిసిన సత్యసుధామ

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మోనటరింగ్ జిల్లా కమిటీ సభ్యురాలు నియమితురాలైన సత్య సుధామ మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం తూర్పుపాలెంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సూచించారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, వైఎస్సార్ సీపీ నాయకులు పిల్లి రుద్ర ప్రసాద్, పోలిశెట్టి వనమరాజు, కోట్ల సూర్యప్రకాశ్ రావు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జగనన్న ధ్యేయం

యలమంచిలి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని యలమంచిలి సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ చివటపు నాగేశ్వరరావు అన్నారు. యలమంచిలి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలోని రైతులకు 2020-2021 ఏడాదికి గానూ వచ్చిన మూడు శాతం వడ్డీ రాయితీ సొమ్ములను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు భరోసా సొమ్ములను సక్రమంగా పంపిణీ చేస్తున్న ప్రభుత్వం మనదన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగిస్తున్నారనన్నారు. సంఘ సీఈఓ తమ్మినీడి వీరవెంకట సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ 2020-2021 ఏడాదికిగాను 726 మంది రైతులకు రూ.9,87,056లు వచ్చినట్లు వివరించారు.



రైతులకు వడ్డీ రాయితీ సొమ్ములు పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు

టెన్త్ ఫెయిల్ అయిన విద్యార్థులు స్కూళ్లకు రావాలి



జిన్నూరులో విద్యార్థులతో మాట్లాడుతున్న నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ

పోడూరు: ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు గతంలో మాదిరిగా ఖాళీగా ఉండకుండా ప్రస్తుత విద్యాసంవత్సరంలో తిరిగి 10వ తరగతి క్లాసులకు హాజరుకావాలని నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ పిలుపునిచ్చారు. జిన్నూరులోని ఏఎస్ఆర్ జెడ్పీ హైస్కూలును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డ్రాపవుట్స్ విద్యార్థుల ఇళ్లకు, 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రాపవుట్ విద్యార్థులు మధ్యలో స్కూల్ మానకుండా క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని చెప్పారు. అలాగే నూతన విద్యా విధానం నిబంధనల మేరకు 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ఇళ్లకు పరిమితం కాకుండా తిరిగి 10వ తరగతి క్లాసులకు హాజరై ఈ సారి నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని పిలుపునిచ్చారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్లాసులకు హాజరైతే మిగతా విద్యార్థులకు వర్తించే విధంగా అమ్మ ఒడి, విద్యాకానుక, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలన్నీ అందుతాయని సబ్‌కలెక్టర్ వివరించారు. దీనిపై ఉపాధ్యాయులంతా విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, ఎంపీడీఓ డి.సుహాసిని, ఎంఈఓ జి.సూర్యనారాయణ, ఆర్ఐ కె.రాంబాబు, సర్పంచ్ జమ్ము బేబీ మహలక్ష్మి, హెచ్‌ఎం సీహెచ్.శివజ్యోతి తదితరులున్నారు.

ఓబీసీ సమస్యపై కలెక్టర్‌కు వినతి

పాలకొల్లు సెంట్రల్: పశ్చిమగోదావరి జిల్లాలో నివసిస్తున్న తూర్పుకాపులకు మాన్యువల్ ఓబిసి సమస్యపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు సంఘ నాయకులు లోపింటి చిరంజీవి తెలిపారు. మంగళవారం భీమవరంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను వివరించారు. ఈ సందర్భంగా బుధవారం చిరంజీవి మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రేవు ముత్యాలరాజు జారీ చేసిన ఆర్డినెన్స్‌ను మండల అధికారులు ఒకొక్కరు ఒక్కో రకంగా అర్థం చేసుకుంటున్నారన్నారు. దీనివల్ల తూర్పుకాపు విద్యార్థులకు కావాల్సిన నాన్ క్రిమిలేయర్ గానీ సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన మాన్యువల్ ఓబీసీ విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాన్యువల్‌గా ఓబీసీ సర్టిఫికెట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించి వినతిపత్రం ఇచ్చామన్నారు. సమస్యను త్వరలో పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్నాడ శ్రీను, శిలా సత్యనారాయణ, గేదెల శ్రీనివాస్, పాట్నూరి రమేష్, కుదిగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటు వ్యవహారంపై జేఏసీ సమావేశం

నరసాపురం రూరల్: నరసాపురం మండలపరిషత్ ఆధీనంలోని మాధవాయిపాలెం ఫెర్రీకి సంబంధించి పాటదారుడు చెల్లించాల్సిన వాయిదాల సొమ్ము బకాయి పడటంతో చర్చించేందుకు ఉభయగోదావరి జిల్లాల జేఏసీ సభ్యులు సమావేశమయ్యారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పాటదారుడు రెడ్డప్ప దవేజీ చెల్లించాల్సిన సొమ్మును గురువారం నుంచి ఆగస్టు 5 వరకూ మూడు విడతల్లో చెల్లిస్తానని అంగీకరించడంతో అతని అభ్యర్థనను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పాటదారునుండి సానుకూల ఫలితాలు రాకపోతే రేవు నిర్వాహణను స్వాధీనం చేసుకుంటామని నిర్ణయించినట్లు జేఏసీ సభ్యులు తెలిపారు. సమావేశంలో నరసాపురం, సఖినేటిపల్లి ఎంపీపీలు మైలాబత్తుల సోని, వీర మల్లికార్జునరావు, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీడీఓలు ఎన్వీ శివప్రసాద్ యాదవ్, భీమారావు, డీఎల్‌పీఓలు బంగార్రాజు, బాబ్జిరాజు, లక్ష్మణేశ్వరం సొసైటీ అధ్యక్షుడు, జేఏసీ సభ్యుడు దొంగ మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు పెంపుడు కుక్కలకు టీకాలు

మొగల్తూరు: స్థానిక పశువైద్య శాలలో బుధవారం పెంపుడు కుక్కలకు ర్యాబిస్ టీకాలు వేయనున్నామని డాక్టర్ నీలిమ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గురువారం ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి సోకకుండా ఉచితంగా టీకాలు వేయనున్నామన్నారు. పెంపుడు కుక్కల యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

పోడూరులో..

పోడూరు: 'ప్రపంచ జూనోసిస్' దినోత్సవం సందర్భంగా మండలంలోని పోడూరు, పండిత విల్లూరు, జిన్నూరు, పెనుమదం పశు వైద్యశాలల్లో గురువారం పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ ర్యాబిస్ టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మహేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలపరిధిలో పెంపుడు కుక్కలను తమకు దగ్గరలోని పశువైద్యశాలలకు తీసుకెళ్లి టీకాలు వేయించాలని సూచించారు.

బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు మార్టేరులో ఉచిత శిక్షణ

పెనుమంట్ర: మండలంలోని మార్టేరులోని ఖండవల్లి కిశోర్ చారిటబుల్ ట్రస్టులో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పదిమంది బాస్కెట్ బాల్ క్రీడా విద్యార్థులకు ఉచిత శిక్షణ హాస్టల్ వసతి కల్పించనున్నట్లు మార్టేరు ఎంపీటీసీ సభ్యుడు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, భారతీయ విద్యాభవన్స్ వారి సహకారంతో ఈనెల 8న మార్టేరులోని శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సెలక్షన్స్ నిర్వహిస్తున్నామన్నారు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాకు చెంది 170 సెంటి మీటర్లు పొడవు ఉండి, 8 నుంచి పదో తరగతిలోపు విద్యార్థులు మాత్రమే ఈ సెలక్షన్స్‌కు అర్హులని వివరించారు. అంతర్జాతీయ క్రీడాకారుడు సత్తి సుబ్బన్న రెడ్డి ఆధ్వర్యంలో కోచింగ్ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు 944025 55555, 85003 03303 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

పుంత రహదారుల నిర్మాణానికి కృషి

పెనుగొండ: పుంత రహదారుల అభివృద్ధికి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో కృషి చేయనున్నట్లు పెనుగొండ ఏఎంసీ ఛైర్మన్ వెలగల వెంకట రమణ(మిస్సీ) తెలిపారు. బుధవారం పెనుగొండ ఏఎంసీలో నిర్వహించిన కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. పుంతరహదారుల అభివృద్ధికి నిధుల కేటాయించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. భాస్కరరాజు, డి నరసింహరావు, ఏఎంఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసాపురం వారు నాకిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయు నదిఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ దొంగ ఐసోశ్వరరావు, తండ్రి సత్యనారాయణ, మార్టగేజ్ చేయబడినదిఅంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరం ఉన్నను ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ దస్తావేజు నెం. 2687 / 2020,ఆర్. ఎస్.నెం.722/1,లో 164-5-00 చ.గ. మొగల్తూరు కు చెందిన స్థలానికి హద్దులు, ఐటం.నెం1 తూర్పు: కదలి వెంకటరామయ్య గారి గృహం, పడమర: రోడ్డు, ఉత్తరం: దొంగ ఐసోశ్వర రావు వెందిన ఐటం, దక్షిణం: కదలి సత్యనారాయణ గృహం. రెండవ ఐటం, తూర్పు: దొంగ ఐసోశ్వరరావు స్థలం, పడమర: దొంగ ఐసోశ్వరరావు స్థలం, ఉత్తరం: ఉమ్మడి దారి, దక్షిణం: మొదటి ఐటం.

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L., అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 33732